
TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 40 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . శనివారం 27 డిసెంబర్ 2025 వెల 4:00

# పాలమూరు పేరుతో పోరాటం... రాజకీయమా? ప్రజా ప్రయోజనమా.?

- మరోసారి తెలంగాణ రాజకీయాల కేంద్ర బిందువుగా పాలమూరు ప్రాజెక్టు.
- ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ దళపతి కేసీఆర్ కీలక సమావేశం.



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిజాయితి) :** బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్వహించిన సమావేశం సాధారణ రాజకీయ భేటీ కాదు. ఇది రాబోయే రోజుల రాజకీయ దిశను సూచించే స్పష్టమైన సంకేతం.

**అసెంబ్లీ నుంచి ఉద్యమం వరకు**

కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయాలన్న నిర్ణయం రాజకీయంగా కీలకం కానుంది. ఒకప్పుడు ముఖ్యమంత్రిగా పాలించిన నాయకుడు, ఇప్పుడు ప్రతిపక్ష నేతగా సభలో వాస్తవాలు, గణాంకాలు, డీపీఆర్ అంశాలతో మాట్లాడతానంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకర సంకేతమే. కానీ ప్రశ్న ఇదే

**ఇన్ని నెలల మౌనం తర్వాతే ఎందుకు? పాలమూరు... రాజకీయ ఆయుధమా?**

బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తయ్యిందని చెబుతున్న పాలమూరు ప్రాజెక్టు, కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఎందుకు ముందుకు సాగలేదన్న ప్రశ్న సమంజసమే. అయితే అదే సమయంలో, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టు పూర్తి కాలేదన్న వాస్తవాన్ని కూడా నమ్మలేని నిజమే. పాలమూరు పేరుతో సాగుతున్న ఈ పోరాటం నిజంగా రైతుల నీటి సమస్య కోసమా? లేక కోల్పోయిన రాజకీయ పట్టును తిరిగి సాధించేందుకు చేస్తున్న ప్రయత్నమా అన్న సందేహం సహజంగానే తలెత్తుతున్న పరిస్థితి.



కేంద్ర... రాష్ట్ర రాజకీయాల మధ్య పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపినా రాష్ట్ర

వివరాలు 2లో

## న్యూ ఇయర్ వేల మందుబాబులకు షాకింగ్..!

- నూతన సంవత్సర వేడుకల్లో 'జీరో డ్రగ్స్' లక్ష్యం.
- నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు.
- సీపీ సజ్జనర్.



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిజాయితి) :** నూతన సంవత్సర వేడుకల వేళ నగరంలో డ్రగ్స్ కట్టడిపై హైదరాబాద్ నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. 'జీరో డ్రగ్స్' విధానమే లక్ష్యంగా కఠిన చర్యలు చేపట్టాలని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెచ్-న్యూ, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, వెస్ట్ జోన్, సీసీఎస్ తదితర విభాగాల అధికారులతో సీపీ సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డ్రగ్స్ వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే నగరంలోని పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఈవెంట్లు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. ప్రధాన వేదికలతో పాటు సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టళ్లలో జరిగే ప్రైవేట్ పార్టీలపైనా నిఘా ఉంటుందన్నారు. గత రెండేళ్లలో డ్రగ్స్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి కదలికలను సైతం నిశితంగా గమనిస్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్ సరఫరా చేసే వారు, డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి జాబితాను సిద్ధం చేసి వారిపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నగరానికి కొత్తగా వచ్చేవారి వివరాలనూ సేకరిస్తున్నామన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు కచ్చితంగా రాత్రి 1 గంటకే మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. మైత్రీవనం, నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, కేబీఆర్ పార్క్ వంటి జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పటిష్టమైన చెక్‌పోస్టులు, బ్యారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నిఘా పేరుతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి నగర పోలీసు ప్రతిష్టను మరింత పెంచాలని సీపీ సజ్జనర్ పిలుపునిచ్చారు.

## లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**నేడు నాగర్‌కర్నూల్ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా యాదాద్రి ప్రధాన అర్చకుల పౌరోహిత్యంలో న్విహించబడును**



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (నిజాయితి) :** 27.12.2025 శనివారం ఉదయం 10.00 గంటలకు నాగర్‌కర్నూల్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ పెద్దలు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకుల చేత శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించనున్నారు.

ఈ కళ్యాణానికి ఎమ్మెల్యే సతీ సమేతంగా హాజరు కానున్నారు. తెలంగాణలోనే మొదటి సారిగా యాదాద్రి ఆలయం తర్వాత అంత వైభవంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు. నియోజకవర్గం అన్ని గ్రామాల నుంచి భక్తులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయి అన్నప్రసాదం స్వీకరించాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

**కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**
**ప్రత్యేక పూజలు, భక్తులకు సౌకర్యాలపై అధికారులతో చర్చ**
**ఆలయ అలంకరణ,**



శనివారం నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అలంకరణలు, ప్రత్యేక పూజల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో ఆయన వివరంగా చర్చించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా చర్యలను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాదం నరేందర్, మిడిదొడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచ్‌లకు 30న సన్మానం



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిజాయితి) :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న రవీంద్రభారతిలో జరగనున్న "ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం" పోస్టర్‌ను ఈ రోజు హైదరాబాద్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా, యువజన మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, ఇటీవల ముగిసిన మూడు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ముదిరాజ్ సమాజానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సాధించిన విజయాలు గర్వకారణమన్నారు. డిసెంబర్ 30న రవీంద్రభారతిలో జరగనున్న ఈ సత్కార కార్యక్రమాన్ని ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ హాజరవుతారని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను గౌరవప్రదంగా సన్మానించడం ద్వారా సమాజంలో రాజకీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ తెలిపారు. అన్ని రాజకీయ పక్షాలకు అతీతంగా, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ సన్మాన సభ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ కులసంఘాల రాష్ట్ర నాయకులు మరియు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ యువశక్తి ఫౌండేషన్‌ఆధ్వర్యంలో రక్తదానం




### మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన రాజు

**హైదరాబాద్, డిసెంబర్ 25 (నిజాయితి) :** సమయానికి సాటి మనిషికి మానవత్వంతో స్పందించి రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరలోకి వెళితే వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. డాక్టర్స్ పరీక్షల అనంతరం నిర్ధారించి వెంటనే ఎబి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి అని కుటుంబ సభ్యులకు తెలుపడంతో హైదరాబాద్ ఏరియా అయోమయంలో ఎవరు లేకపోవడంతో యువశక్తి ఫౌండేషన్వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు కు తెలుపడం జరిగింది.వెంటనే స్పందించి ఫౌండేషన్ మెంబెర్ రాజు తో రక్తదానం చేపించి మానవత్వాని చాటుకున్నారు.అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.

## బీఆర్ఎస్ తిట్ల రాజకీయం - ఎంపీ మల్లు రవి.

**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిజాయితి) :** బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలు హుందాగా నడవాలని సూచించారు. వారు చెప్పినట్టే రాజకీయం జరగాలి లేదంటే ఇష్టమొచ్చినట్టు మాట్లాడతాం అన్న ధోరణిలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇది రాజకీయాల్లో మంచి పరిణామం కాదన్నారు.కేసీఆర్, కేటీఆర్‌లు పదే పదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం గా బాధ్యత గల ప్రజాసేవకుడిగా ఎంతో ఓపిక, సహనంతో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్‌కు సమాజంపై పెద్ద బాధ్యత ఉందని, ఆ బాధ్యతను వదిలేసి తిట్ల రాజకీయాలకు దిగడం సరైన పద్ధతి కాదన్నారు. హరీష్ రావుకు రాజకీయ అనుభవం ఉందని, కేటీఆర్ లాంటి అవగాహన లేని వారికి ఆయన చెప్పాలని సూచించారు. ఇటీవల హరీష్ రావు కూడా నియంత్రణ తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు ఇప్పుడు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, ప్రజల తీర్పును గౌరవించి నడుచుకోవాలని మల్లు రవి అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన బాధ్యతను హుందాగా నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి సూచనలు చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదని, నిరాశతో నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై తన అనుభవంతో రాష్ట్ర ప్రజలకు మేలు చేసే సూచనలు చేయాలని, సమస్యలపై చర్చించాలన్నారు. నోటికి పని చెప్పడమే ప్రజాస్వామ్యం కాదని మల్లు రవి స్పష్టం చేశారు.

శనివారం,
డిసెంబర్ 27, 2025

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# తెరుచుకోని ఆశ వర్కర్ల రెస్ట్ రూమ్



**కొల్లాపూర్, డిసెంబర్ 26 (నిజాయితి) :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో ఆశా వర్కర్లకు కేటాయించిన రెస్ట్ రూము దుర్వాసనతో మురికి కూపంలా మారిందని పట్టించుకోవాల్సిన సూపర్డెంట్ తనకేమీ సంబంధం లేదన్నట్లుగా ఉండటంవల్ల జనరల్ ఆసుపత్రికి వచ్చే ఆశా వర్కర్లకు కనీసం యూనిఫాం మార్చుకోవడానికి కూడా సౌకర్యం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు కేటాయించిన రూమును పరిశీలించడం జరిగింది

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు జనరల్ ఆస్పత్రిలో రూమ్ కేటాయించాలని గతంలో పనిచేసిన సూపర్డెంట్ కు %ణవీడనూ% లకు వినతి పత్రాలు ధర్నాలు చేసిన సందర్భంగా దాదాపు ఆరు మాసాల క్రితం ఆశ వర్కర్లకు రూము కేటాయించడం జరిగింది కానీ ఆ రూము వర్షాకాలంలో మొత్తం లీకేజీ అయి కనీసం కూర్చోవడానికి కూడా అందుబాటులో లేకుండా పోవడం వల్ల ఆశ వర్కర్లు అనేక రకాల ఇబ్బందులు పడ్డారని చలికాలంలో మాత్రం ఆ రూము పేషెంట్లకు బాత్రూం గా మారిందని ఆయన ఆరోపించారు 330 పడకల ఆసుపత్రిలో కనీసం ఆశలకు ఒక రూమ్ కేటాయించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు ఆస్పత్రిలో డాక్టర్లకు సిస్టర్లకు అనేక రకాల విభాగాల అధికారులకు రూములు ఇచ్చిన అధికారులు కనీసం ఆశ వర్కర్లకు మరియు శానిటేషన్ స్వీపర్లకు రూములు కేటాయించకపోవడం రాత్రి వేళల్లో బెంచీల పైన కూర్చొని కాలం గడుపుతున్నారని ఆయన ఆరోపించారు దీని మూలంగా ఆశా వర్కర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఒకవేళ కేటాయించిన ఆ రూములు అత్యంత దుర్గంధంగా అందుబాటు లేని విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ శ్రద్ధ తీసుకొని ఆశ వర్కర్లకు సేద తీరటానికి ఒక రెస్ట్ రూమ్ కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కురుపమ్మ నీలమ్మ దేవేంద్రమ్మ సరస్వతి పాల్గొన్నారు

# పాలమూరు పేరుతో పోరాటం... రాజకీయమా? ప్రజా ప్రయోజనమా .?

మొదటి పేజీ తరువాయి

**కేంద్ర... రాష్ట్ర రాజకీయాల మధ్య పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్న కేసీఆర్ ఆరోపణలు,**

మరోవైపు కృష్ణా జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిఈ రెండూ కలిసే తెలంగాణకు నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది. ఈ సందర్భంలో పాలకులు%–%ప్రతిపక్షం పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే, రాష్ట్ర హితమే ప్రధాన అజెండాగా ముందుకు రావాల్సిన అవసరం ఉందనే భావన కల్గుతోంది. వీధి పోరాటాల రాజకీయాలు

గ్రామాల వారీగా దీక్షలు, నిరసనలు, బహిరంగ సభలు ఇవి రాజకీయ ఒత్తిడికి ప్రభావవంతమైన సాధనాలే. కానీ వాటి ఫలితం ప్రజలకు నీళ్లు వస్తాయా? లేక కేవలం రాజకీయ ఉష్ణోగ్రత మాత్రమే పెరుగుతుందా? అన్నది చూడాల్సి ఉంది. పాలమూరు సమస్య పరిష్కారం వీధుల్లో కాదు, పాలసీ నిర్ణయాల్లోనే దాగుందనేది జగమెరిగినదే.

ప్రజలే తుది న్యాయాధిపతులు

ఈ మొత్తం పరిణామాల్లో ఒక విషయం మాత్రం స్పష్టం ప్రజలు ఇప్పుడు మాటలకన్నా ఫలితాలనే చూస్తున్నారు. ఎవరు అధికారంలో ఉన్నా, ఎవరు ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజలకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు, సాగునీరు. ఆ అవసరాన్ని ఎవరు తీర్చగలిగితే, రాజకీయ విజయం వారిదే.

పాలమూరు పోరాటం రాజకీయ వ్యూహంగా మిగిలిపోతుందా? లేక ప్రజా ఉద్యమంగా మారుతుందా?

దానికి సమాధానం ఇవ్వాల్సింది నేతలు కాదు%ొ% రాబోయే రోజుల్లో వారి ప్రతి చర్యలే.

# చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితి మెరుగ్గా ఉందని అధికారుల వెల్లడి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (నిజాయితి) :** తెలకపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న బాలిక భానును మెరుగైన వైద్య సేవలకై నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో బాలికకు చికిత్సను అందజేస్తున్నారని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు.

శుక్రవారం బాలికకు వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చి డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఫైనాన్స్ అధికారి మధుసూదన్ రెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని హసీనా, తదితరులు ఉన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (నిజాయితి) :**

నాగర్ కర్నూల్ మండలంలోని ఎండబెట్ల, బొందలపల్లి గ్రామాలలో పశువైద్య%ఙ%సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 8004 గొర్రెలకు మరియు 773 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది.నట్టల నివారణ మందుల వలన జీవాలలో అంతర పరాన్నజీవులు నిర్మూలించబడి జీవాల యొక్క బరువు, వ్యాధినిరోధకత శక్తి మరియు ఉత్పాదకత పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్ కల్పన,డాక్టర్ అశోక్ మరియు సర్పంచులు,ఉపసర్పంచులు పశువైద్య సిబ్బంది మరియు గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి - వి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కొడులు వెంటనే రద్దు చేయాలి**
**సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల డిమాండ్**




**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (నిజాయితి) :** ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని వి.రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు
సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఈ ఉపాధి హామీ నిధులను విడుదల చేయడం లేదని ఆ భారాన్ని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం మీద పడుతోంది అని రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇవ్వకుండా 60:40 నిష్పత్తి ల కొత విధించడం దారుణమని అన్నారు
6ప్రజాభిప్రాయం తో కూడిన నిర్ణయం కేంద్రం తీసుకోకుండా నియంతృత్వంగా ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం లోకసభ లో రాజ్యసభలో బిల్లు పెట్టడం దేశ ప్రజలకు అన్యాయం చేసింది అని అన్నారు
ముందు రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఖర్చు చేసిన తరువాత కేంద్రం నుండి నిధులు జమ చేస్తాను అని చెప్పడం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ఆలోచన అని అన్నారు
అంతే కాకుండా ఉపాధి హామీ పథకం నిధులని కూలీలకు కేటాయించకుండా కేంద్రం నిధులను కాంట్రాక్టు నిర్మాణాలకు ఖర్చు చేస్తోందని ఆరోపించారు
ఈ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం బిల్లుని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కొడులు వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి హామీ పరిరక్షణ కోసం నాలుగు లేబర్ కొడుల రద్దు కోసం దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కార్మికులతో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చకుండా కేంద్ర ప్రభుత్వం అదే పేరుతో కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుభాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు సహాయ కార్యదర్శి పొదిల రామయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ మహేష్ రమేష్ వెంకటస్వామి ముర్తుజ బంగారయ్య నాగరాజు గౌడు వెంకటేష్ నరసింహ ఆంజనేయులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీల్లో గులాబి జెండా ఎగిరింది....

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి .... నీళ్లు ఇవ్వడానికి చేతకాక క్రాప్ హాలీడే ఇస్తున్నారు ...**
**రైతులు కష్టపడుతుంటే జిల్లా మంత్రి విహార యాత్ర చేస్తున్నాడు .... పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై సమావేశం .....**
**సోలిపూర్, సవాయి గూడెం ఫలితాలపై మీద కోర్టు లో కేసులు వేసాం.....**
**పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే విమర్శించడం....**

## మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి
## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, డిసెంబర్ 26 (నిజాయితి) :** అధికార పార్టీ అహం, మద్యం, డబ్బుల ముందు ఫోటీ లో నిలబడి గులాబీ జెండా మెడలో వేసుకుని ప్రజాక్షేత్రంలో యుద్ధం చేసి కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగుర వేశారని ఎన్ని అడ్డంకులు సృటించిన రాష్ట్ర స్థాయి లో చరిత్ర సృష్టిచారు గోపాల్ పేట మండల ప్రజలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మీద అధికారం లోకి వచ్చిన తరువాత రెండు నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లక్షల మంది రైతులు యూరియా కోసం నిలబడ్డారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవి విమరణ తరువాత రావాల్సిన డబ్బు లు ఇవ్వలేదని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో 60 మంది విద్యార్థులు చనిపోయారు, 700 మంది రైతులు చనిపోయారని ఇవ్వని ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనమన్నారు. నీళ్లు అదించడానికి చేత కాక జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రం లో కలిసిన తరువాత కే ఎల్ ఐ మోటార్లు ఆన్ చేసారని వరద నీరు వచ్చిన సమయంలో ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. జూరాల ప్రాజెక్టు కు పైన గల ప్రభుత్వం తో మాట్లాడి గతంలో నీళ్లు అందించి క్రాప్ హాలీడే అనేది లేకుండా చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వరద నీరు సముద్రం లోకి వెళ్లిన తరువాత కర్ణాటక తో మాట్లాడలేక క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. నీళ్లు లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. వ్యక్తిగత పంచాయతీ లకు సర్పంచులు దూరంగా ఉండాలి అంతే తప్ప వ్యక్తిగత పంచాయతీలన్ని నెత్తిన వేసుకోవద్దని ప్రజలకు ఏది ఉపయోగమో అది చేయాలి మీరు చేసే పని మీదనే మీకు విలువ పెరుగుతుందన్నారు.

**గడిచిన రెండేళ్ల లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో తట్టేడు మన్ను తీయలేదు......**

ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దిశగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగంగా తమ ప్రభుత్వం లో 90 శాతం పనులు పూర్తి చేసినప్పటికి మిగిలిన పనులను చేయకుండా గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టేడు మన్ను కూడా తీయలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు . ఉమ్మడి పాలమూరు జిల్లాలో 35 లక్షల ఎకరాలు ఉండగా అందులో కేవలం




10 లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని అందులో 9 లక్షల ఎకరాలకు కే సి ఆర్ ప్రభుత్వం లో సాగు నీరును అందించడం జరిగిందని మిగిలిన ఎకరాలకు నీళ్లు అందించడానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు రూపకల్పన చేసి రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు పనులు చేయడం జరిగిందని మిగిలి పోయిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు.

మనకు కృష్ణ నదిలో నికర జలాల్లో ఒక్క పాలమూరు కు 200 టి ఎం సి లు రావాలని కానీ ప్రాజెక్టు లలో 40 టి ఎం సి లు కూడా లేవన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు కింద పని చేసిన ఆదిత్య నాథ్ అధికారి తెలంగాణ కు నీళ్లు వద్దని చెప్పిన వ్యక్తి ని తెలంగాణ ప్రభుత్వ నీటి సలహా దారుడిగా గా ఇక్కడి సి ఎం పెట్టుకున్నారని కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న జల దోపిడీని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నెలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ల కే సి ఆర్ సభలు సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబందించి పార్టీ ఎ పిలుపునిచ్చిన ఉద్యమం కు అందరు తయారు అయ్యి ఉండాలని అందుకు గ్రామాల, మండల, నియోజకవర్గం, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

**సోలిపూర్, సవాయి గూడెం ఎన్నికల ఫలితాలపై కోర్టు కు వెళ్లాం....**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సోలిపూర్, సవాయి గూడెం లో ముందుగా మనవాళ్ళు గెలిచారని అధికారులు చెప్పారు కానీ తరువాత కాంగ్రెస్ వాళ్లు గెలిచారని చెప్పారని దాని మీద కోర్టులో కేసు లు వేయడం జరిగిందన్నారు. త్వరలో నే తీర్పు వస్తుందన్నారు. అనంతరం శ్రీ రంగా పురం మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబెర్ రాములు బిజెపి పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు

**పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే విమర్శించడం.... మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి**

ప్రస్తుత కాలంలో ఎ పని చేయాలన్న ఖర్చు తో కూడుకున్నది కానీ ఎలాంటి ఖర్చు, పెట్టుబడి లేకుండా ఉండే వ్యాపారం అంటే అది కేవలం ఇతరులను విమర్శించడం అని అవతలి వాళ్లు ఎప్పుడు తిట్టుకుంటూనే ఉంటారని వాళ్లకు తిట్లు మాత్రమే మిగులుతాయని మనం ఎవరిని తిట్టమని మనం చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు.

మీ వల్ల జనాలకు మంచి జరగాలి ఆ దిశగా సర్పంచ్ లు పని చేయాలని సర్పంచ్ లు చట్టం లో మీకు ఉన్న బాధ్యతలు ఏమిటి అధికారం ఏమిటి అనేది తెలుసుకోవాలి నేర్చుకోవాలి అనుభవాని గడించాలని ప్రతి దానికి డబ్బు అవసరం లేదని మనసు పెట్టి ప్రజలోకి వెళ్ళితే ఆదరిస్తారని ఆయన వివరించారు. పాత వరంగల్ ప్రస్తుత మహబూబాబాద్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు గెలిచిండు అని పత్రం ను తీసుకుని ఇంటికి వెళ్లిన తరువాత కాంగ్రెస్ పార్టీ గెలిచినట్లుగా ఇచ్చారని వాటి మీద కోర్టు కు వెళ్లడం జరిగిందని అందుకు సంబందించి ప్రతి ఖర్చు కే సి ఆర్ పెట్టు కోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో క్రమం తప్పకుండ గ్రామ సభలు పెట్టాలని ప్రతి అంశాన్ని రికార్డ్ లో పొందుపరాచాలని గ్రామ సభ పెట్టకుంటే పంచాయతీ కార్యదర్శి ఒక లెటర్ పెట్టడం వల్ల సర్పంచులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు రెండే లక్ష్యాలు ఒకటి కే సి ఆర్ ముఖ్యమంత్రి కావడం, రెండవది నిరంజన్ రెడ్డి అసెంబ్లీ లోకి పోవాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తల మీద ఉంటుందన్నారు . ఈ కార్యక్రమం లో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు మాణిక్యం, నాయకులు విజయ్, కురుమూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరావళికి విజయోస్తు !

ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పోరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్ధంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం. ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పుడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమిటి అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పుకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పుడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిని గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.



# బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్



**తిరుపతి,డిసెంబర్ 26:** దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమిలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. తిరుపతి భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బ్జడెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం'అని జితేంద్రసింగ్ తెలిపారు.

# గుజరాత్ కచ్‌లో స్వల్ప భూ ప్రకంపనలు



**గాంధీనగర్,డిసెంబర్ 26:** గుజరాత్‌లోని కచ్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఈ భూ ప్రకంపనల తీవ్రత రిక్టర స్కేలుపై 4.4 గా నమోదు అయింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపల కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. 23.65 డిగ్రీల నార్త్ లాటిట్యూడ్, 70.23 ఈస్ట్ లాంగిట్యూడ్ మధ్య 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలు సంభవించిన వెంటనే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకపంనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు ఈ కచ్ జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. కానీ స్వల్ప భూ ప్రకంపనలతో ఇక్కడ భూకంపాలు సంభవిస్తు న్నాయి. 2001లో గుజరాత్‌లో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది గాయపడ్డారు. ఈ వరుస భూప్రకంపనల కారణంగా.. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ఫీల్డ్‌మార్షల్ కరియప్ప చేసిన 'ముస్తాబు'




ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలోనూ ఒక 'ముస్తాబు కార్నర్' ఏర్పాటు చేయాలని, అక్కడ సబ్బు, దువ్వెన, తువ్వాలు వంటివన్నీ ఉంచాలని నిర?యించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు- సంతోషం. ఈ వార్త చూడగానే నాకు ఆరు దశాబ్దాల నాటి స్మృతులు గుర్తుకొచ్చాయి.మినూమసానీ ప్రజాస్వామ్య శిక్షణ సంస్థను స్థాపించారు. జేఆర్‌డీ టాటా, నానీ పాల్కీవాలా, మెహతా వంటివారు సభ్యులు. ఆ శిక్షణ శిబిరాలను గుంటూరులో కూడా నిర్వహించాం. ఒక శిబిరం ప్రారంభోత్సవం జనరల్ కరియప్ప చేతుల మీదుగా జరిగింది. విజయవాడ విమానాశ్రయంలో వారిని స్వాగతించి, గుంటూరు తీసుకొచ్చే పనిని నాకు పురమాయించారు. స్వతంత్ర భారత సైనికదళాల ప్రప్రథమ భారతీయ ప్రధానాధికారిగా 1949 జనవరి 15న ఆయన పగ్గాలు చేపట్టిన రోజును ప్రతి ఏటా 'ఆర్మీడే'గా నిర్వహిస్తున్నారు. రిటైరయినాక ఆయన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో భారత రాయబారిగా విధులు నిర్వహించారు. పెక్కు దేశాలకు సైనిక దళాల పునర్వ్యవస్థీకరణలో సలహాలిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ చేతుల మీదుగా ' అవార్డు అందుకున్నారు. 1965లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో కరియప్ప కుమారుడు కాల్పులకు గురై పాకిస్థాన్ సైనికులకు చిక్కాడు. ఈ వార్త పాక్ రేడియో ప్రసారం చేసింది. ఇది విన్న పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, విశ్రాంత జీవనం గడుపుతున్న జనరల్ కరియప్పకు ఫోన్ చేసి జూనియర్ కరియప్పను విడుదల చేస్తానని చెబుతాడు. "అతడు నా బిడ్డ కాదు, భరతమాత ముద్దుబిడ్డ. మాత ృభూమి పరిరక్షణకు పోరాడుతున్న దేశభక్తుడు. నీవు చూపిన ఔదార్యానికి నా క ృతజ్ఞతలు. విడుదల చేస్తే యుద్ధ ఖైదీలుగా ఉన్న వారందరినీ విడుదల చెయ్యి. అంతేగానీ నా పిల్లవాడని ఒక్కడినే విడుదల చెయ్యవద్దు" అని వారించాడు. ఆ విధంగా, దేశ విభజన జరగక ముందు తనవద్ద జూనియర్ అధికారిగా పనిచేసిన అయూబ్‌ఖాన్ చూపిన చొరవను కరియప్ప తిరస్కరించారు.విజయవాడ విమానాశ్రయంలో నేను కరియప్పకు స్వాగతం పలికి, కారులో గుంటూరు బయలుదేరాం. ఆజానుబాహువు- సూట్‌లో ఉన్న ఆయన డ్రైవర్ పక్కన ముందుసీటులో కూర్చున్నారు. ప్రయాణం సాగుతూండగా, మార్గంమధ్యలో అర్ధంతరంగా కారు ఆపమన్నారు కరియప్ప. గభాలున కారు దిగి, రోడ్డు పక్కనున్న ఓ ఐదేళ్ళ చిన్నపిల్లను సమీపించారు. తైల సంస్కారం లేక, చికిరిబికిరిగా జుట్టుతో ఉన్న ఆ పిల్లకు జేబులో నుంచి అద్దం తీసి చూపించి "చూడు ఎంత వికారంగా ఉన్నావో?" అంటూ మరో జేబులో నుంచి ఒక రుమాలు తీసి ఆమె ముఖం తుడిచారు. ఇంకో జేబులో నుంచి మరో జేబుగుడ్డ తీసి, దానిలో ఫేస్ పౌడర్ వేసి ఆమెకు పూశారు. దువ్వెన తీసి తల దువ్వారు. మళ్లీ అద్దం చూపించి " (ఎంత అందంగా ఉన్నావో చూడు) (ఇకపై, ప్రతిరోజూ ఇలాగే చేస్తావా?) అని అడిగాడు. ఆ పిల్లకు ఇదేమీ అర్థంగాక వింతగా చూస్తోంది. ఈయన 'జై హింద్' అని పిడికిలి బిగించి, పద వెడదాం అన్నారు నాతో.

# విమాన ప్రయాణం ప్రయాణికుల్లో కలవరం



**గుజరాత్ :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లండన్‌కు టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే 171 ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 250 మందికిపైగా ప్రయాణికులు మరణించారు. వారిలో విమాన సిబ్బంది సైతం ఉన్నారు. ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. ఆ సమయంలో హాస్టల్‌లో భోజనం చేస్తున్న పలువురు మెడికోలు సైతం మృతి చెందారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఈ ప్రమాదం నుంచి ఒక్క ప్రయాణికుడే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించంది. ఈ ప్రమాదంలో మరణించిన వ్యక్తులకు రూ. కోటి నష్టపరిహారం అందిస్తామని టాటా గ్రూప్ సంస్థ ప్రకటించింది. ఆ తర్వాత మరణించిన ప్రయాణికుల ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నాయో తమకు తెలపాలంటూ వారి కుటుంబ సభ్యులకు టాటా సంస్థ స్పష్టం చేసింది. దాంతో మృతుల కుటుంబాలు ఆందోళన వ్యక్తమైంది. రతన్ టాటా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటూ వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు సామాన్యులకు సైతం విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉడాన్ పథకాన్ని తీసుకు వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు చిన్న నగరాల్లో సైతం ఎయిర్ పోర్టులు నిర్మించింది.. నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే పేలిపోతాయంటూ దేశంలోని పలు నగరాల్లోని ఎయిర్‌పోర్టులకు బెదిరింపు కాల్స్, ఈ మెయిల్స్ బెడద అధికమైంది. ఈ ఏడాది జనవరి నుంచి నిన్న మొన్నటి వరకు ఇదే రీతిగా ఆకతాయిల బెదిరింపుల పర్వం కొనసాగుతోంది. ఈ తరహా బెదిరింపుల వల్ల గమస్థానానికి బయలుదేరిన విమానంలోని ప్రయాణికులు, సిబ్బందితోపాటు ఎయిర్ పోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్ లో వచ్చిన బెదిరింపులతో ప్రయాణికులకు కిందకు దించి.. ఎయిర్ పోర్టులో విమానాలను క్షుణ్ణంగా భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. చివరకు విమానంలో ఎటువంటి పేలుడు పదార్థాలు లేవంటూ భద్రతా సిబ్బంది ప్రకటనలు చేస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ఈ తరహా ఘటనలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఈ ఫోన్ కాల్స్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినా.. బెదిరింపులకు పాల్పడుతున్న ఆకతాయిల పని ఇప్పటి వరకు పట్టుకపోవడం విశేషం. ఈ తరహా ఘటనలతో ప్రయాణికులు తీవ్రంగా కలత చెందుతున్న విషయం విదితమే. ఇదొక్కటే కాదు వాన రాకడ.. ప్రాణం పోకడ ఎవరికి తెలియదన్నట్లుగా ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎప్పుడు బయలుదేరుతుందో.. ఎప్పుడు ల్యాండ్ అవుతుందో చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. ఇక వివిధ సంస్థలకు చెందిన విమానాల్లో పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో విమాన సర్వీసులను ఆకస్మాత్తుగా రద్దు చేస్తున్నారు.

# జపాన్ నుంచి నేతాజీ చితాభస్మాన్ని తీసుకురండి



స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుటుంబీకులు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. జపాన్‌లోని టోక్యోలో ఉన్న చారిత్రక బౌద్ధ ఆలయం రెంకో-జిలో ఉన్న నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు త్వరితగతిన తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. 2026 సంవత్సరం జనవరి 23న జరగనున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిలోగా చితాభస్మాన్ని మాతృభూమి భారత్‌కు తీసుకురావాలని విన్నవించారు. రాష్ట్రపతికి తాను రాసిన లేఖ వివరాలను వెల్లడిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని దశాబ్దాలు గడిచిపోయినా, నేటికీ నేతాజీ చితాభస్మం విదేశీ గడ్డపైనే ఉండటం విచారకరమని ఆయన తెలిపారు. నేతాజీ మనవడి వీడియో సందేశం "మా కుటుంబం డిసెంబరు 24న రాష్ట్రపతి ముర్ముకు ఒక లేఖను సమర్పించింది. జపాన్‌లోని రెంకోజీ నుంచి నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు తీసుకొచ్చే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్రపతిని కోరాం. నేతాజీ చితాభస్మం భారత గడ్డపైనే ఉండాలి అనేది ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఐఎన్ఏ), నేతాజీ కుటుంబీకుల ప్రగాఢమైన సెంటిమెంట్ అని చెప్పాం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచిపోయినా, నేతాజీ చితాభస్మం విదేశంలోనే ఉండిపోయిందని తలచుకుంటే బాధగా ఉందని వివరించాం. వచ్చే సంవత్సరం జనవరి 23న సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని మనం జరుపుకోబోతున్నాం. వీలైతే అప్పటిలోగా నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు తీసుకొచ్చే దిశగా సహకారాన్ని అందించాలని రాష్ట్రపతికి విన్నవించాం" అని వీడియో సందేశంలో తమ లేఖ గురించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ వివరించారు. ఢిల్లీ లో ఐఎన్ఏ స్మారకం నిర్మించాలి "శరత్ చంద్ర బోస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ల కుటుంబంలోని సభ్యుడిగా నేను ఈ లేఖను రాస్తున్నాను" అని తన లెటర్‌ను చంద్రకుమార్ బోస్ మొదలుపెట్టారు. భారత్‌లోని ప్రస్తుత తరానికి, భావితరాలకు నేతాజీ చితాభస్మాన్ని స్వదేశంలోనే చూసుకునే అవకాశం దక్కాలని ఆయన ఆకాంక్షించారు. నేతాజీకి చెందిన ఆజాద్ హింద్ సారథ్యంలో సింగపూర్ వేదికగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటై 2025 అక్టోబరు 21 నాటికి 80 ఏళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. చలో ఢిల్లీ అంటూ నేతాజీకి చెందిన ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఐఎన్ఏ) బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై భీకరదాడి చేసిందని, వారి త్యాగాలను గుర్తుచేసేలా, గౌరవించేలా దేశ రాజధాని ఢిల్లీలో ఐఎన్ఏ స్మారకాన్ని నిర్మించాలన్నారు. నేతాజీ కుమార్తె, ప్రొఫెసర్ అనితా బోస్ ఫాఫ్, ఇతర కుటుంబీకులు కూడా గతంలో ఈ అంశాలపై భారత ప్రభుత్వానికి చాలాసార్లు విన్నపాలు చేశారని నేతాజీ మనవడు చంద్రకుమార్ బోస్ చెప్పారు. స్వాతంత్ర్య పోరాట కాలపు హీరో లాంటి నేతాజీ గుర్తులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు, సానుకూల దిశగా చర్యలను చేపట్టాలని రాష్ట్రపతిని ఆయన కోరారు.

# మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదు- అత్యున్నత పరిణామం



**న్యూ ఢిల్లీ :** మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం దక్షిణ గోవాలోని సాంకోలేలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన 'మధ్యవర్తిత్వం-ప్రాముఖ్యత' అనే సదస్సులో ఆయన ప్రసంగించారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పెండిగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్య తను నొక్కి చెప్పారు. సుప్రీం కోర్టు స్థాయిలో దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'మధ్యవ ర్తిత్వం వల్ల కేసులు త్వరగా పరిష్కారం అవుతాయి. ఇంకా చాలా తక్కువ ఖర్చుతో ముగిసిపోతాయి. వ్యాపార, వివాహ సమస్యలు, వాహన ప్రమాద క్లెయిమ్?లు, చెక్? బౌన్స్? కేసుల్లో మధ్యవర్తిత్వం చాలా మెరుగ్గా పనిచేస్తుంది. మనకు ప్రత్యేకంగా మీడియేషన్? సెంటర్ కూడా ఉంది. నేషనల్? లీగల్ సర్వీసెస్ అథారిటీ, మీడియేషన్ అండ్ కాన్సిలేషన్? ప్రాజెక్ట్ కమిటీ, సుప్రీం కోర్టు లీగల్ సర్వీస్ కమిటీలు ఉన్నాయి. వివాదాలను పరిష్కరించిం మధ్యవర్తిత్వాన్ని ఉపయోగపడతాయి. మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదు. దాని అత్యున్నత పరిణామం. ఇది తీర్పు సంస్కృతి నుంచి భాగస్వామ్య సంస్కృతికి నిజమైన పరివర్తనను తీసుకువస్తుంది. ఫలితంగా మనం సామరస్యాన్ని పెంపొందిస్తాము. మనకు దాదాపు 2.5 లక్షల మధ్యవర్తుల అవసరం ఉంది. దీనిపై అవగాహన కల్పించేందుకు వారికి సరిగ్గా శిక్షణ ఇవ్వాలి. ప్రైవేట్?తో పాటు ప్రభుత్వ రంగాల నుంచి కూడా మధ్యవర్తిత్వం వహించేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. "-జస్టిస్ సూర్యకాంత్?, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిమధ్యవర్తిత్వం అనేది రెండు పక్షాలకు విజయవంతమైన ప్రక్రియగా విస్తృతంగా ఆమోదం పొందుతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. తక్కువ ఖర్చుతో ఇరుపక్షాలకూ ప్రయో జనకరమైన పరిష్కారంగా మారిపోతుందని అన్నారు. ఇది న్యాయం కోరే వారికి మాత్రమే కాకుండా, బార్, బెంచ్ వంటి ప్రత్యక్ష వాటాదారులకు కూడా ప్రయోజ నమన్నా రు. అంతకుముందు మధ్యవర్తిత్వం నిర్వహించడంలో ప్రపంచాని కి భారత దేశం కేంద్ర బిందువుగా మారనుందని, ఇందులో దేశం నాయకత్వం వహించే రోజులు ముందున్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. ప్రభుత్వంతో సహా పబ్లిక్ రంగ సంస్థలు, న్యాయనిపుణులు, పరిశ్రమలు, పౌరసమాజం కృషితో దేశం ఈ స్థాయికి చేరనుందని తెలిపారు. ఇందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురా వాల్సి ఉందని, మధ్యవర్తి త్వాన్ని పాఠశాల, కళాశాల, యూనివ ర్సిటీల దశ నుంచి ప్రారంభించి ఈ స్థాయిని పొందవచ్చన్నారు. అంతేగాకుండా పటిష్ఠ మౌలిక సదుపాయాలను కల్పించడం, శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌లు జారీ చేయాల్సి ఉందని అభిప్రా యపడ్డారు. మీడియేషన్ అన్నది భారతీయ సంప్రదాయంలో భాగమని, చోళుల కాలంలోనే వర్తకుల మధ్య వివాదాల పరిష్కా రానికి దీన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ కేంద్రం(ఐఏఎంసీ) ఆధ్వర్యంలో హెచ్‌ఐసీసీలో నిర్వహించిన 'ఇండియా మీడియేషన్ వీకెండ్-2024' కార్యక్రమంలో జస్టిస్ హిమా కోహ్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగపూర్ ఐఎంసీ వంటి సంస్థలతో కలిపి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రపంచస్థాయిలో గుర్తింపు వస్తుం దని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మధ్యవర్తిత్వ నిర్వహణకు 2023లో చట్టం రావడం ఓ సానుకూల పరిణామమని, దీన్ని మన సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సవరణలు చేస్తూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# శివానికి రాష్ట్రీయ బాలపురస్కార్




**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** దేశ రాజధాని ఢిల్లీలో వీర్ బాల్ దివస్ ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఏపీకి చెందిన పారా అథ్లెట్ శివాని ( రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. శివాని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మద్దికెర గ్రామం. గత నాలుగేళ్లగా జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరుస్తున్నందుకు శివానిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. అలాగే తెలంగాణకు చెందిన పడకంటి విశ్వనాథ్ కార్తికేయకు రాష్ట్రపతి ముర్ము రాష్ట్రీయ బాల పురస్కార్ అందించారు. విశ్వనాథ్ కార్తికేయ తెలంగాణ మేడ్చల్ మల్కాజ్‌గిరి వాసి. కాగా.. కర్నూలు జిల్లా మద్దికెరకు చెందిన శివానికి పుట్టుకతోనే ఆమె కుడిచేయి మోచేతి వరకే ఉంటుంది. అయినప్పటికీ ఆమె తల్లిదండ్రులు ఆమె భవిష్యత్‌క కోసం ఎంతో కష్టపడ్డారు. చిన్నప్పటి నుంచి చదువుతో పాటు క్రీడల్లో కూడా ఎంతో ఉత్సాహం కనబరిచేది. నవోదయా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో హైదరాబాద్‌లోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శివాని పారా అథ్లెటిక్స్‌లో శిక్షణ తీసుకుంటోంది. 2023లో విశాఖలో జరిగిన దివ్యాంగుల పోటీల్లో జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో శివాని బంగారు పతకాలు సాధించింది. ఆపై జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ శివాని పతకాలను సాధించింది. దుబాయిలో జరిగిన పారా యూత్ ఏసియన్ గేమ్స్, ఢిల్లీలో జరిగిన గ్రాండ్ ప్రిక్స్ పోటోల్లో కూడా పాల్గొని తన సత్తా చాటింది శివాని.

# ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై జీఎస్‌టీ తగ్గింపు

ఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై జీఎస్‌టీ తగ్గింపు అంశంపై ఢిల్లీ హైకోర్టు ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జీఎస్‌టీ తగ్గింపు అంశంపై వివరణాత్మక స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వానికి 10 రోజుల సమయం ఇచ్చింది. ఢిల్లీలోని గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నందువల్ల ఎయిర్ ప్యూరిఫైయర్ల ను మెడికల్ డివైసెస్‌గా వర్గీకరించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో అడ్వకేట్ కపిల్ మదన్ ప్రజా ప్రయోజనాల వాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై రెండు రోజుల క్రితం విచారణ జరిపిన న్యాయస్థానం దేశ రాజధాని నగరం ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎయిర్ ప్యూరిఫయర్స్‌పై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ)ని ఎందుకు తాత్కాలికంగా మినహాయించలేకపోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇక ఈ అంశంపై ఢిల్లీ కోర్టు ఇవాళ మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. జీఎస్‌టీ తగ్గింపుపై నిర్ణయం తీసుకునేందుకు జీఎస్‌టీ మండలికి ఇబ్బందేమిటని ప్రశ్నించింది. యితే, ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్‌టీ తగ్గింపు కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కేంద్రం వ్యతిరేకించింది. వర్గీకరణను ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుందని, ఈ విషయంపై జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. జీఎస్‌టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ అనిఅన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇందులో పాల్గొంటున్నందున జీఎస్‌టీ తగ్గింపు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయలేమని కేంద్రం తరపున విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకట్రామన్ అన్నారు.

# లక్నోలోట డెకరేషన్ పూలకుండీలు లూటీ



**లక్నో:** మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101 వ జయంతి పురస్కరించుకొని (గురువారం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నో సందర్శించారు. ఈ సందరరేగా వాజ్‌పేయి స్మారక చిహ్నాన్ని మోదీ ప్రారంభించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు లక్నో పార్లమెంట్ సభ్యురాలు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, సీఎం యోగి కూడా ఉన్నారు. ఆయన వెళ్లిన తర్వాత ఒక అవమానకరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. 'రాష్ట్రీయ ప్రేరణ స్థల్' నుండి కొంతమంది స్థానికులు పూల కుండలను లూటీ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. రాష్ట్రీయ ప్రేరణ స్థల్ ప్రారంభోత్సవ సందరరేగా, లక్నో డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పోరేషన్ వసంత్ కుంజ్ రోడ్, గ్రీన్ కారడార్ తో సహా నగరంలోపి పలు కీలక ప్రాంతాల్లో పూల కుండీలు, వేలాడే మొక్కలను అందంగా డెకరేషన్ చేశారు. లూటీ చేస్తున్న దృశ్యాలను ఒక వ్యక్తి షూట్ చేస్తూ.. అలా చేయవొద్దని నచ్చచెప్పాడు. అయినా కూడా ఎవరూ పట్టించుకోకుండా కుండీలు బైక్స్, కార్లలో కొందరు తీసుకువెళ్లగా.. నడుచుకుంటూ సంచుల్లో పెట్టుకొని వెళ్లారు. కొంతమంది ప్రధాని మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్ కటౌట్లను కూడా ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేయడంపై నెటిజన్లు దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది 'సర్కారీ మాల్ హై, లూట్ లో' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' అవార్డులు ప్రదానం



**ఢిల్లీ:** న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను చిన్నారులకు ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావర ణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. ఈ అవార్డులు దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలందరికీ స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి ముర్ము విశ్వాసం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న వారిలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, ఆగ్రాకు చెందిన అజయ్ రాజ్, పంజాబ్ కి చెందిన శవన్ సింగ్, మహారాష్ట్రకు చెందిన అర్ణవ్ అనుప్రియ మహర్షి, ఆంధ్రప్రదేశ్ కు చెందిన శివాని సహా మరికొంతమంది చిన్నారులు ఉన్నారు.

# తిరువనంతపురం మేయర్‌గా వి.వి.రాజేశ్ ప్రమాణం



**కేరళ :** కేరళ రాజధాని తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్‌గా కి చెందిన వి.వి.రాజేశ్ ఎన్నికయ్యారు. మేయర్ ఎన్నికలో ఆయనకు 51 ఓట్లు వచ్చాయి. 101మంది సభ్యులున్న తిరువనంతపురం కార్పోరేషన్‌లో కి చెందిన 50మంది కౌన్సిలర్లతోపాటు ఓ స్వతంత్ర సభ్యుడూ రాజేశ్‌కు మద్దతు ఇచ్చారు. మేయర్ అభ్యర్థి .శివాజీకి 29 ఓట్లు, మేయర్ అభ్యర్థి .శబరినాథన్‌కు 17ఓట్లు వచ్చాయి. కు అనుకూలంగా పడిన మరో రెండు ఓట్లు తర్వాత తిరస్కరణకు గురయ్యాయి. ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత తిరువనంతపురం మేయర్‌గా బీజేపీకి చెందిన %ఎ.ఎ%.రాజేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీజేపీ తొలిసారి జయకేతనం ఎగురవేసింది.

# కుల్దీప్ సెంగర్‌కు బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు ముందు నిరసన



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ యువతిపై అత్యాచారం కేసులో దోషి అయిన బీజేపీ మాజీ నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు విధించిన జైలు శిక్షను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీనిపై నిరసనలు వెల్లువెత్తాయి. శుక్రవారం మహిళా సంఘాలకు చెందిన పలువురు మహిళలు ఢిల్లీ హైకోర్టు ముందు నిరసన తెలిపారు. కుల్దీప్ సింగ్ సెంగర్ జైలు శిక్షను నిలిపివేసి బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు చేతపట్టిన మహిళలు ఈ మేరకు నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీ హైకోర్టు ముందు మహిళల నిరసనపై ఢిల్లీ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు వెలుపల నిరసన ప్రదర్శనలు చేయడం నిషేధమని తెలిపారు. ఈ నేపథ్యంలో నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మైక్ ద్వారా పోలీస్ అధికారి హెచ్చరించారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేయాలని నిరసనకారులను కోరారు.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
శనివారం,
డిసెంబర్ 27, 2025


# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం




**అన్నమయ్య, డిసెంబర్ 26:** నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏడుగురు నిందితులను కస్టడీ కోరుతూ తంబళ్లపల్లి కోర్టులో ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరుగగా.. ఐదుగురు నిందితులను మూడు రోజులపాటు కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం నిందితులు మదనపల్లె సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే.కోర్టు అనుమతి మేరకు ఏ1 అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ26 జగన్మోహన్ రావు, ఏ 28 తాండ్ర రమేష్, ఏ 27తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఏ 29 షేక్ అల్లబక్షులను (శుక్రవారం) ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నిందితులను ముందుగా వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత అక్కడి నుంచి మదనపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు వారిని తరలించనున్నారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు.

# హిందూపురంలో కర్ణాటక వాసి హత్య



**హిందూపురం(అనంతపురం):** సెల్‌ఫోన్ చోరీ చేశాడని అనుమానంతో హిందూపురం పట్టణంలోని బెడ్డింగ్ సెంటర్ వద్ద వ్యక్తిని గురువారం రాత్రి హత్య చేశారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక( రాష్ట్రం తుమకూరు జిల్లా క్యాతగుండనహళ్లికి చెందిన మహిపాల్ (44) కొన్ని రోజులుగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో గల కామన్ బెడ్డింగ్ సెంటర్‌లో రాత్రిపూ ట ఉంటూ, పగటిపూట ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్తుండేవాడు. గురువారం ఎప్పటిలాగే ఉదయం బెడ్డింగ్ సెంటర్ నుంచి పనికోసం చిన్న మార్కెట్‌కి వెళ్లాడు.కొద్దిసేపటికి అక్కడికి ఐదుగురు ఆటోలో వచ్చి మహిపాల్‌ను తీసుకెళ్లారు. పగలంతా ఆటోలోనే తిప్పుతూ చితకబాదారు. సాయంత్రం బెడ్డింగ్ సెంటర్‌కు తీసుకెళ్లి అక్కడ కూడా విచక్షణా రహితంగా కొట్టడంతో మృతిచెందాడు. అక్కడి షాపుల వారు వనట్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకునేసరికి ముగ్గురూ పరారయ్యారు. మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హత్యచేసిన వారు కూడా కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరుకు చెందిన వారుగా తెలుస్తోంది. సెల్‌ఫోన్ కోసమే కొట్టి చంపారా, ఇతర కారణాలతో హత్య చేశారా.. అనేది పోలీసుల దర్యాప్తులో తేలనుంది. ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు పుట్టపర్తి నుంచి డాగ్ స్క్వాడ్‌ను రప్పిస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ రాజగోపాల్ తెలిపారు. కటుంబ సభ్యులు వచ్చి ఫిర్యాదు చేశాక మృతదేహాన్ని ఆస్పత్రికి తరలిస్తామన్నారు.

# ప్రజలకు, ఆటో, క్యాబ్ డ్రైవర్‌లకు గుడ్‌న్యూస్





**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పినట్లుగానే 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ 'ఆంధ్రా ట్యాక్సీ' అనే కొత్త యాప్‌ను ప్రారంభించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆటో, ట్యాక్సీ యూనియన్ల ప్రతినిధులు, రవాణా, పర్యాటక శాఖ అధికారులతో కలెక్టర్ ఈ యాప్‌ను ఆవిష్కరించారు. యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం, కలెక్టర్ లక్ష్మీశ స్వయంగా ఒక ఆటోను బుక్ చేసుకుని, కలెక్టరేట్ నుంచి బెంజిసర్కిల్ వరకు ప్రయాణించి యాప్ పనితీరును పరిశీలించారు. ఈ యాప్ ద్వారా పర్యాటకులకు అందుబాటు ధరల్లో, సురక్షితమైన ప్రయాణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఈ 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌లో పర్యాటక ప్రాంతాల సమాచారంతో పాటు, వ్యవసాయ డ్రోన్, రవాణా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. పర్యాటకులు క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా సులభంగా ఆటో, ట్యాక్సీలను బుక్ చేసుకోవచ్చు. ఒకటి రెండు రోజుల్లో పర్యాటక ప్యాకేజీలు కూడా ఈ యాప్‌లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఓ పోర్టల్/యాప్‌ను రూపొందించింది.ఈ ఆంధ్రా ట్యాక్స్ యాప్ అత్యంత సురక్షితమైనదని.. పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా పర్యాటకులు, సందర్శకులు తక్కువ ధరల్లో, సౌకర్యంగా, భద్రంగా ప్రయాణించవచ్చు. స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఎక్కువ డబ్బులు అడుగుతున్న సమస్యకు ఈ యాప్ ద్వారా చెక్ పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. యాప్ సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పర్యాటకుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఉత్తమ సేవలు అందించిన వారికి తగిన గౌరవం దక్కుతుంది. ఈ యాప్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

# తిరుమల భక్తులకు అలర్ట్



**తిరుమల :** శ్రీవారిని దర్శించుకునే భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. వరుస సెలవులు రావడంతో ప్రస్తుతం కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం కలగడానికి సుమారు 30 గంటల కంటే ఎక్కువ సమయం పడుతోంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, భక్తుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆఫ్ లైన్ కౌంటర్లలో ఇచ్చే శ్రీవాణి దర్శన టికెట్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.రేపటి నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఈ టికెట్లు అందుబాటులో ఉండవు. ఇప్పటికే డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 1వ తేదీ వరకు కూడా టికెట్లు జారీ చేయకూడదని టీటీడీ నిర్ణయించింది. భారీ రద్దీ కారణంగా క్యూలైన్లు నిండిపోవడంతో, సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం కోసమే టీటీడీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.అయితే, జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కేవలం ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ దర్శనం కల్పిస్తారు. తిరిగి జనవరి 9 నుంచి శ్రీవాణి టికెట్లను యథావిధిగా అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో బోర్డు ఉంది. భవిష్యత్తులో కూడా ఆఫ్ లైన్ పద్ధతిని పూర్తిగా తీసేసి, కేవలం ఆన్ లైన్ ద్వారానే టికెట్లు ఇచ్చేలా టీటీడీ ప్లాన్ చేస్తోంది. రోజుకు 1000 టికెట్లను ఆన్ లైన్ లో ఒకరోజు ముందుగా విడుదల చేయాలని భావిస్తోంది. దీనివల్ల తిరుమల మరియు రేణిగుంట విమానాశ్రయంలో ఉన్న కౌంటర్ల వద్ద రద్దీ తగ్గుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

# క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది



మనిషిలోని క్షమాగుణమే అతడిని ఉన్నత స్థితిలో నిలుపుతుందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతిలోని సంస్క ృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ.. మనమంతా ఈ ప్రపంచానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నా రు. మానసిక సంత ృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదని పేర్కొన్నారు.కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఎంతో కొంత ఇవ్వాల న్నారు. మనుషులందరికీ సౌఖ్యం, సదుపాయాలు కావాలని చెప్పారు. సుఖమనేది కేవలం భౌతికప ˇమైనదని ఆయన అభివరి?ంచారు. సుఖదు:ఖాలు తాత్కాలికమైనవన్నారు. అభివ ృద్ధి చెందిన దేశాల్లో అభివ ృద్ధితోపాటే వినాశం సైతం వచ్చేసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మనం పొందుతున్న వాటిలో రెండో కోణం కూడా ఉంటుందన్నారు.భారత్ కచ్చితంగా ప్రపంచంలోనే గొప్ప దేశం అవుతుందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం ఉన్నతిలోకి రావడంతోపాటు.. ప్రపంచానికి మన దేశం ఏమి ఇవ్వగలమే అంశంపై ద ృష్టి పెట్టాలని ఆయన సూచించారు. స ృష్టిలో ప్రతి ఒక్కరికి సుఖం కావాలన్నారు. మనిషి సాధించే జ్ఞానంతో సుఖాన్ని సాధించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆహారం, నిద్రం, మైధునం జంతువులకు ఆనందాన్ని ఇస్తాయని.. జంతువు కంటే మనిషి భిన్నమైన వాడని పేర్కొన్నారు. ఏ జంతువు ఆత్మహత్య చేసుకోదన్నారు. శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నదని తెలిసిన వాడు మనిషి అని తెలిపారు.భౌతిక అవసరాలు తీర్చుకోవడం మాత్రమే వికాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో సుఖంగా ఉన్నవాళ్లు దుఃఖంతో ఉన్నవారు అని రెండు వర్గాలు తయారు కాకూడదని చెప్పారు. సుఖంగా ఉన్నవారు అందరి సుఖంగా ఉండాలని కోరుకోవాలని.. అహంకారంతో ఉండకూడదని ఆయన సూచించారు. భౌతిక అంశాల జ్ఞానాన్ని విజ్ఞానమని.. అంతర్ జ్ఞానాన్ని జ్ఞానమని అంటారని వివరించారు. విజ్ఞానంతో మాత్రమే కొట్టుకుపోకూడదని చెప్పారు.భారతీయ విజ్ఞాన సమ్మేళనం లక్ష్యం జ్ఞానం ప్రపంచంలోని అందరికీ దగ్గర చేయడం కావాలన్నారు. ఎవరికి ఏ భాష వచ్చో ఆ భాషలో అందుబాటులోకి తీసుకుపోవాల్సి ఉందని తెలిపారు. అప్పుడే అందరిలో బుద్ధి వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయుల డీఎన్‌ఏలో మాత్రమే ధర్మ ద ృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. మనం విశ్వ గురువు కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, ధర్మ జ్ఞానాల్లో సంపూర?ంగా మనం ప్రపంచానికి శక్తిని..ద ృష్టిని.. ఇవ్వాల్సి ఉందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు.

# నిమ్మకూరు రావడం ఓ స్వీట్ మెమోరీ: భువనేశ్వరి



**కృష్ణా జిల్లా, డిసెంబర్ 26:** విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి అన్నారు. (శుక్రవారం) నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు.ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్ద పెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు.సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని కోరారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. వేసవి సెలవులకు నిమ్మకూరు రావడం, ఆర్టీసీ బస్సులో పామర్రు వెళ్లి సినిమాలు చూడటం వంటి తీపి గుర్తులను గ్రామస్తులతో పంచుకున్నారు. ఇది అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది.తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు.ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.

# ఏపిఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ



**అమరావతి, డిసెంబర్ 26:** మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంలో విలీనం అనంతరం మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనానికి ముందు మెడికల్ అన్ ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం ఉండదే. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.కార్పొరేషన్‌లో ఉండగా 21 కేటగిరీలో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరీల్లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి కండక్టర్, రికార్డు ట్రేసర్, అసిస్టెంట్ మెకానిక్ /శ్రామిక్ ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హత బట్టి ఉద్యోగాలివ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ ఉద్యోగానికీ అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మెడికల్ అన్ ఫిట్ వల్ల వాలంటరీ రిటైర్డ్ అవ్వాలనుకునే వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు చేకూరేలా తదుపరి చర్యలు తీసుకోవాలని ఎపీపీటీడీ కమిషనర్‌కు ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. అలాగే తదుపరి చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు ఆర్టీసీలో ఉద్యోగులందరికీ ప్రయోజనా లివ్వడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వడంపై ఆనందం తెలుపుతున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ నేతలతో పాటు ఆర్టీసీ ఈయూ, కార్మిక పరిషత్ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# వేల సిమ్ కార్డులు టెక్నో పరికరాలతో కోట్లల్లో ఫ్రాడ్




**అమరావతి, డిసెంబర్ 26:** సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు ( అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూ టర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లా డుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగా డిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతు న్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు.దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు.ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను వీరు మోసం చేస్తున్నారని సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ వెల్లడించారు.

# వంగవీటి రంగా వర్ధంతి జగన్ ట్వీట్ వెనుక అసలు వ్యూహం ఏంటి



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. కాపు సామాజిక వర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా జగన్ ఆయనకు నివాళులు అర్పించారు. పేదల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు రంగా అంటూ జగన్ కొనియాడారు. అయితే, గత ఐదేళ్ల పాలనలో రంగా పేరును పెద్దగా ప్రస్తావించని జగన్, ఇప్పుడు అకస్మాత్తుగా స్పందించడం వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా వైసీపీలో ఉన్న సమయంలో పార్టీ పరంగా రంగా జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. కానీ రాధా వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లిన తర్వాత, వైసీపీ ప్రభుత్వం రంగా జ్ఞాపకాలను పక్కన పెట్టేసిందనే విమర్శలు ఉన్నాయి. కనీసం అధికారికంగా కూడా ఆయన పేరును పెద్దగా తలచుకోలేదు. అలాంటిది ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ స్వయంగా ట్వీట్ చేయడం ద్వారా రంగా అభిమానులను, ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ ఇప్పుడు రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు. ఆమె త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం జరుగుతోంది. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. రాధా-రంగా మిత్రమండలి సలహాల మేరకు తన భవిష్యత్ నిర్ణయం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ తరుణంలో జగన్ చేసిన ట్వీట్.. ఆశా కిరణ్‌ను వైసీపీ వైపు ఆహ్వానించే ప్రయత్న మా? లేక రంగా మద్దతుదారుల సానుభూ తిని తిరిగి సంపాదించుకునే ఎత్తుగడనా? అనే సందేహాలు మొదలయ్యాయిమొత్తానికి, వంగవీటి రంగా వర్ధంతిని పురస్కరించుకుని జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపుతున్నాయి. రాబోయే రోజుల్లో వంగవీటి కుటుంబం నుంచి ఆశా కిరణ్ వైసీపీ గూటికి చేరుతారా? లేదా జగన్ చేసిన ఈ నివాళి కేవలం సాధారణ రాజకీయ ప్రక్రియగానే మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాలి. ఏది ఏమైనా, విజయవాడ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే రంగా పేరు ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# ముగిసిన విచారణ ఇంటికి ప్రభాకర్ రావు



హైదరాబాద్, డిసెంబర్ 26: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ముగిసింది. (శుక్రవారం) ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభాకర్ రావుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల తర్వాత ప్రభాకర్ ఇంటికి వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 14 రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను ఫైనల్ ఛార్జ్ షీట్‌లో పొందుపర్చనున్న సిట్.. జనవరి 16న సుప్రీంకోర్టుకు నివేదిక ఇవ్వనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును సిట్ దర్యాప్తు బృందం 14 రోజుల పాటు విచారించింది. మొదటి దశలో డిసెంబర్ 12 నుంచి 18 వరకు ప్రభాకర్ రావును విచారించింది సిట్ బృందం. అయితే విచారణలో ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్‌కు సహకరించలేదని.. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి 25 వరకు మరోసారి కస్టోడియల్ విచారణకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో మొత్తం 14 రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించారు. ఈ కేసులో మిగిలిన నిందితులుగా ఉన్న తిరుపతన్నరావు, భుజంగరావు, రాధాకిషన్ రావును విచారించినట్లు తెలుస్తోంది. వీరందరినీ వేర్వేరుగా సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు సమాచారం. అప్పట్లో ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో అప్పటి మాజీ మంత్రి హరీష్‌రావును ఎందుకు కలిశారని ప్రశ్నించగా.. అతనికి ప్రాణహానీ ఉండటంతో రక్షణ కోసం కల్పించడం కోసమే కలిసినట్లు సిట్ అధికారుల ఎదుట ఒప్పుకున్నారు. వీటితో పాటు ప్రభాకర్ రావు పదవీవిరమణ అయినప్పటికీ పదవిని కొనసాగించడంలో ఆంతర్యమేంటి అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే అప్పటి సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కే తెలియాలంటూ సిట్ అధికారులకే ప్రభాకర్ రావు ఎదురు ప్రశ్న వేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఈ కేసుకు సంబంధించి అప్పట్లో మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుతో పాటు మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా విచారించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రభాకర్ రావు కుమారుడు నిశాంత్ రావును కూడా సిట్ అధికారులు విచారించారు. గతంలో ఆరువేల ఫోన్ నెంబర్లు ట్యాపరింగ్ చేసి రాజకీయ నేతలతో పాటు వ్యాపారవేత్తలను బెదిరించి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఆర్థిక లావాదేవీలపై ప్రభాకర్ రావు బంధువుల స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. నెలలోపు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి దర్యాప్తును పూర్తి చేయాలని కొత్తగా ఏర్పడిన సిట్ బృందానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో జనవరి 16లోపు రాబట్టేందుకు సిట్ బృందం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఊహించని పరిణామం



హైదరాబాద్, డిసెంబరు26 : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో (శుక్రవారం) ప్రత్యేక దర్యాప్తు బృందం మరోసారి విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. 2020 నుంచి కాల్ రికార్డుల పరిశీలన సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని ఆదేశించిందని అన్నారు. అధికారుల ఆదేశాల మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించుకున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అనుమానంతన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతన సిట్‌పై విశ్వాసంనూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. కేసు ప్రాధాన్యతఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిందా?, అధికార దుర్వినియోగం జరిగిందా? అనే ప్రశ్నలు ఈ కేసుతో ముడిపడి ఉన్నాయి. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడైన ఆరా మస్తాన్ పేరు ఈ కేసులోకి రావడంతో మరింత ప్రాధాన్యం ఏర్పడింది. రాజకీయాలపై ప్రభావంఈ కేసులో సిట్ అధికారుల ముమ్మరంగా దర్యాప్తు చేస్తుండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మేం తిట్టడం మొదలుపెడితే హుస్సేన్ సాగర్‌లో దూకి సచ్చిపోతావ్



హైదరాబాద్, డిసెంబరు26 సీఎం రేవంత్ రెడ్డి భాష మీద మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి భాషను వింటే ముఖ్యమంత్రివా.. చిల్లరగానివా అని అనుకుంటున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. నీ అవ్వ అంటే చిన్న పిల్లాడు కూడా దవడ పగలగొడ్తాడని తెలిపారు. కేసీఆర్ పెట్టిన భిక్షతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ అన్నారు. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణను సాధించారని తెలిపారు. పాలమూరు %-% రంగారెడ్డి డీపీఆర్ తిరిగి వచ్చిందని.. ఏం చేస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించారని తెలిపారు. 90 శాతం పూర్తయిన ప్రాజెక్టును ఎందుకు వదిలేశారని అడిగారని పేర్కొన్నారు. నిన్ను ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. రేవంత్ రెడ్డిది నోరా.. మోరీనా అని ధ్వజమెత్తారు. రాక్షసుడు తెలంగాణను పరిపాలిస్తున్నట్లుగా ఉందని సుంకె రవిశంకర్ విమర్శించారు. బలుపా.. అహంకారమా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు. మేం తిట్టడం మొదలుపెడితే హుస్సేన్‌సాగర్‌లో దూకి సచ్చిపోతావని మండిపడ్డారు. నీ చావు మాటలు ఏంటి అని ప్రశ్నించారు. నువ్వు కొండముచ్చులెక్క ఉన్నావని విమర్శించారు. కేటీఆర్ సూపర్‌స్టార్ లెక్క ఉన్నాడని అన్నారు. ముఖ్యమంత్రి ఎలా మాట్లాడాలో శిక్షణ ఇవ్వాలని ఐఏఎస్‌లకు సూచించారు. దుర్యోధనుడు, రావణాసురుడి లెక్క రేవంత్ రెడ్డి తీరు ఉందని అన్నారు. 2028లో జరిగే కురుక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ దహనమైపోతుందని తెలిపారు. తొండల భాష, రండల భాష ఇకనైనా మానుకోవాలని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. రేవంత్ రెడ్డిని ఎర్రగడ్డ పిచ్చాస్పత్రిలో చూపించాలని పీసీసీ చీఫ్, మంత్రులకు సూచించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

## టీజీపీఎస్సీ కార్యదర్శిగా సిరిసిల్ల కలెక్టర్




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పాటు కొందరు గ్రూప్-1 అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించగా, ముఖ్యంగా జీహెచ్ఎంసీలో కొత్తగా ఏర్పాటైన జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈమేరకు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీల్లో భాగంగా, సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను హెచ్ఎ ండీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయ నకు పురావస్తుశాఖ సంచాలకులుగా, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావుకు పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవోగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐటీశాఖ ఉపకార్యదర్శి భవేష్ మిశ్రాకు పరిశ్రమలు, పెట్టుబడులశాఖ అడిషనల్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జీహెచ్ఎంసీలో జోన్ల సంఖ్యను 6 నుంచి 12కు పెంచిన నేపథ్యంలో, వీటికి 12 మంది జోనల్ కమిషనర్లను నియమించారు. ఇందులో భాగంగా, రాధికా గుప్తాను ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా బదిలీ చేయడంతో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా అదనపు బాధ్య తలు అప్పగించారు. ఎస్సీ కార్పొరేషన్‌లో జీఎంగా పనిచేస్తున్న డి. హన్మంతునాయక్‌కు కార్పొరేషన్ వీసీ, ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక గత కొంతకాలంగా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న జి. జితేందర్ రెడ్డిని హైదరాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమించారు. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్న ఎం. హరితను టీజీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ చేశారు. అదే జిల్లాకు అదనపు కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కు సిరిసిల్ల కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈవీ నరసింహారెడ్డి మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమిరారు. నిర్మలా కాంతి వెస్లీ హ్యూమన్‌రైట్స్ కమిషన్ సెక్రటరీగా నియమితులయ్యారు. అలాగే బీ. షఫీఉల్లా(ఐఎఫ్ఎస్)కు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మెరిట్ కోటాలో సీఎం అయిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయ్యారన్నారు. నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా, పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు గుండు సున్నా. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలి కేటీఆర్..పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య() గురువారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమిది




జూలూరుపాడు, డిసెంబర్ 26 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి సోయిలేని, పస లేని విమర్శలు అని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పూర్తిగా బూతు మాటలకే పరిమితమై, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. కొడంగల్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన ముఖ్యమంత్రే, ఇలా అనుచిత వ్యాఖ్యలతో వివాదాలు సృష్టించడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని రెండేండ్ల పాలనలో నెరవేర్చినవి ఎన్ని అని ఆయన ప్రశ్నించారు. హామీల గురించి ప్రశ్నించిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై వ్యక్తిగత దూషణలకు దిగడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో ప్రజలు రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



చివ్వెంల, డిసెంబర్ 26 : చివ్వెంల మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో శుక్రవారం పలువురు మృతిచెందగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చివ్వెంల మండల కేంద్రంలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన మాదాసు బుచ్చయ్య, చిన్న కుమారుడు మాదాసు లోకేశ్ మృతదేహాలకు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గుంపుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నాతాల నారాయణమ్మ మృతదేహానికి, అదేవిదంగా లక్ష్మినాయక్ తండాలో అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో నిరసన



రామగిరి, డిసెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన సందర్భంగా కనీస మద్దతు ధర చట్టం చేస్తామని విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చి దొడ్డిదారిన అమలు చేయడానికి కుట్ల చేస్తుందన్నారు. స్వాతంత్రానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని, దీని ద్వారా రాష్ట్రాలకు 40 శాతం నిధులు వాటా ఉండాలని చెప్పడం వలన ఈ పథకం నిర్వీర్యమై పనులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులకు ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా తొలగించి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా తెస్తున్న చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని దశలవారీగా జనవరి 19 కార్మిక కర్షక మైత్రి దినోత్సవం వరకు గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్, రైతు సంఘం జిల్లా నాయకుడు కుంభం కృష్ణారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సంఘాల నాయకులు గంజి నాగరాజు మన్నెం భిక్షం, పోలే సత్యనారాయణ, సర్దార్ అలీ, కట్ట అంజయ్య, బొల్లు రవీందర్, గంజి రాజేశ్, ఆవుల అనురాధ, సల్లోజు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

శనివారం,
డిసెంబర్ 27, 2025
TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# పతంగ్ మూవీ రివ్యూ



నటీనటులు: వంశీ పూజిత్, ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, విష్ణు ఓయ్, ఎస్పీబీ చరణ్, అను హాసన్, వడ్లమాని శ్రీనివాస్ తదితరులు.
సంగీతం: జోస్ జిమ్మీ
సినిమాటోగ్రఫీ: శక్తి అరవింద్
దర్శకత్వం: ప్రణీత్ ప్రతిపాటి
నిర్మాతలు: విజయశేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ రెడ్డి, నాని బండ్రెడ్డి

సంక్రాంతి పండుగ అంటేనే గాలిపటాలు, పందెం, సందడి. ఈ కల్చర్‌ని, స్నేహాన్ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రమే పతంగ్. కొత్త నటీనటులతో, సికింద్రాబాద్ బస్తీ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ఎలా ఉందో చూద్దాం.కథ:అరుణ్ (ప్రణవ్ కౌశిక్), విస్కీ (వంశీ పూజిత్) చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరి ప్రపంచం చాలా సరదాగా సాగిపోతుం టుంది. అయితే వీరి జీవితాల్లోకి ఐశ్వర్య (ప్రీతి పగడాల) ఎంట్రీ ఇస్తుంది. ఐశ్వర్య రాకతో ఈ ముగ్గురి మధ్య సమీకరణాలు ఎలా మారాయి..? స్నేహం, ప్రేమ మధ్య ఏర్పడిన ఘర్షణలో పతంగ్ పోటీ ఎందుకు కీలకంగా మారింది..? చివరికి ఐశ్వర్య మనసును ఎవరు గెలుచుకున్నారు..? వీళ్ళ మధ్యలోకి గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఎందుకు వచ్చాడు అనేది అసలు కథ..

దర్శకుడు ప్రణీత్ ప్రతిపాటి ఒక సింపుల్ పాయింట్‌ని తీసుకుని, దానికి ఎమోషన్ స్పోర్టివ్ స్పిరిట్‌ని జోడించి తీసిన విధానం బాగుంది. కథలో పెద్దగా ట్విస్టులు లేకపోయినా.. ఫ్రెండ్‌షిప్ మూమెంట్స్, హైదరాబాద్ కల్చర్‌ని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. అరుణ్, విస్కీల మధ్య స్నేహం, వారి అల్లరి, లవ్ ట్రాక్‌తో సరదాగా సాగిపోతుంది. కాకపోతే వాళ్ళ చైల్డ్ హుడ్ సీన్స్ అంత లెంత్ అవసరం లేదు అనిపించింది. సెకండాఫ్ లోనే అసలు కథ మొదలవుతుంది. గాలిపటాల పోటీ, అందులో ఉండే ఎమోషన్స్ సినిమాకి ప్రధాన బలం. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్స్ సరదాగా ఉన్నాయి. అయితే కథనం అక్కడక్కడా కాస్త నెమ్మదించినట్లు అనిపిస్తుంది. కొన్ని సన్నివేశాలు సాగదీసినట్లు ఉండటం, తర్వాత ఏం జరుగుతుందో ముందే ఊహించేలా ఉండటం కాస్త మైనస్. టాలీవుడ్ లో ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ ఇప్పటి వరకు చాలా వచ్చాయి.. ఒక అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు ప్రేమించే కథలు మనకు కొత్త కాదు.. కానీ ఒక అమ్మాయి ఒకే సమయంలో ఇద్దరితో ప్రేమలో పడడం అనేది మాత్రం అప్పుడప్పుడు జరుగుతూ ఉంటుంది. నాటి ప్రేమదేశం.. నిన్నటి బేబీ అలాంటి కథలే.. కాకపోతే అందులో కథ చాలా ఎమోషనల్ గా ఉంటుంది. అదే కథను లైటర్ నోట్ లో తీస్తే అదే పతంగ్. హైదరాబాద్ బేస్ కథ కాబట్టి పతంగ్ రేస్ ఎంచుకున్నాడు దర్శకుడు. చివరి 40 నిమిషాల సై నుంచి ఇన్ స్పైర్ అయ్యారు.నటీనటులు:ప్రణవ్ కౌశిక్ లవర్ బాయ్ పాత్రలో ఒదిగిపోయాడు. ఎమోషనల్ సీన్స్‌లో చాలా పరిణితి చూపించాడు. వంశీ పూజిత్ తన పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. ఇంటెన్సిటీని బాగా పండించాడు. ప్రీతి పగడాల స్క్రీన్ మీద అందంగా కనిపించడమే కాకుండా, తన నటనతో ఆకట్టుకుంది. విష్ణు ఓయ్ తనదైన కామెడీ టైమింగ్‌తో నవ్వించగా, ఎస్పీబీ చరణ్, అను హాసన్ తమ పాత్రలతో మెప్పించారు.టెక్నికల్ టీంఈ సినిమాకి మేజర్ ప్లస్ పాయింట్ మ్యూజిక్. పాటలు బాగున్నాయి. సినిమాటోగ్రఫీ కూడా చాలా బాగుంది. శక్తి అరవింద్ కెమెరా పనితనం సూపర్. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త జాగ్రత్త తీసుకుని ఉంటే సినిమా ఇంకా క్రిస్ప్‌గా ఉండేది. రన్ టైమ్ 2 గంటల 42 నిమిషాలు కాస్త ఎక్కువైన ఫీలింగ్ కలుగుతుంది. దర్శకుడు ప్రణీత్ తెలిసిన కథనే కొత్తగా ట్రై చేశాడు.

## కావ్య పాప సైలెంట్ అయ్యిందా ఆఫర్స్ రావడం లేదా



చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు సినిమాల్లో ఇప్పుడు హీరోలు, హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి ఆతర్వాత హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో కావ్య కళ్యాణ్ రామ్ ఒకరు. ఈ అమ్మడు చాలా మంది అభిమాన హీరోయిన్. చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య కళ్యాణ్ రామ్. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది కావ్య కళ్యాణ్ రామ్. చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య కళ్యాణ్ రామ్. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది కావ్య కళ్యాణ్ రామ్. మసూద సినిమాలో ఆమె రోల్ పెద్దగా ఉండదు. ఆతర్వాత బలగం సినిమాతో ఒక్కసారిగా ఆమె పేరు మారుమ్రోగింది. బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో కావ్య చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆతర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది. మసూద సినిమాలో ఆమె రోల్ పెద్దగా ఉండదు. ఆతర్వాత బలగం సినిమాతో ఒక్కసారిగా ఆమె పేరు మారుమ్రోగింది. బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో కావ్య చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆతర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది. శ్రీ సింహ నటించిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. అసలు ఆ సినిమా వచ్చి పోయింది కూడా చాలా మందికి తెలియదు. ఆ సినిమా తర్వాత కావ్య సైలెంట్ అయ్యింది. ఆఫర్స్ రావడం లేదో లేక ఆమే సినిమాలు కావాలని గ్యాప్ ఇచ్చిందో తెలియదు కానీ సినిమాలకు దూరంగా ఉంటుంది. శ్రీ సింహ నటించిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. అసలు ఆ సినిమా వచ్చి పోయింది కూడా చాలా మందికి తెలియదు. ఆ సినిమా తర్వాత కావ్య సైలెంట్ అయ్యింది. ఆఫర్స్ రావడం లేదో లేక ఆమే సినిమాలు కావాలని గ్యాప్ ఇచ్చిందో తెలియదు కానీ సినిమాలకు దూరంగా ఉంటుంది. సినిమాలకు దూరంగా ఉంటున్న సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాల యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలే ఇప్పుడు వైరల్ గా మారాయి. సినిమాలకు దూరంగా ఉంటున్న సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాల యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలే ఇప్పుడు వైరల్ గా మారాయి.

# టాలీవుడ్ సినిమా తారల క్రిస్మస్ సెలబ్రేషన్స్



ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ పర్వదినాన్ని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. అనంతరం తమ వేడుకలకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.మంచు వారింట్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంచు విష్? ఫ్యామిలీతో కలిసి తన దుబాయ్ ఇంట్లో ఈ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. విష్? భార్య వెరోనికా ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మంచు వారింట్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంచు విష్? ఫ్యామిలీతో కలిసి తన దుబాయ్ ఇంట్లో ఈ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. విష్? భార్య వెరోనికా ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోవైపు తమిళ సీనియర్ నటుడు శరత్ కుమార్ తన ఇంట్లో క్రిస్మస్ లంచ్ పార్టీ ఇచ్చాడు. ఈ వేడుకకు శివకార్తికేయన్, త్రిష, ఖుష్బూ, రమ్యక ృష?, శోభన, జయసుధ తదితర ప్రముఖులు హాజరయ్యారు.మరోవైపు తమిళ సీనియర్ నటుడు శరత్ కుమార్ తన ఇంట్లో క్రిస్మస్ లంచ్ పార్టీ ఇచ్చాడు. ఈ వేడుకకు శివకార్తికేయన్, త్రిష, ఖుష్బూ, రమ్యకృష?, శోభన, జయసుధ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఇక మిల్కీబ్యూటీ తమన్నా.. ముంబైలోని తన ఇంట్లో క్రిస్మస్‌ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా రెడ్ కలర్ డ్రస్‌లో తమన్నా లుక్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంది.ఇక మిల్కీబ్యూటీ తమన్నా.. ముంబైలోని తన ఇంట్లో క్రిస్మస్‌ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా రెడ్ కలర్ డ్రస్‌లో తమన్నా లుక్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంది.క్రిస్మస్ సందర్భంగా హీరోయిన్ క ృతిశెట్టి షార్ట్ డ్రెస్ లోనూ ఎంతో క్యూట్ గా కనిపించింది. తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయిందీ ముద్దుగుమ్మ.

## ఆ చిన్న సినిమా కోసం రంగంలోకి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్



టాలీవుడ్‌లో ఒక స్టార్ హీరో మద్దతు ఉందంటే ఆ సినిమా రేంజ్ ఒక్కసారిగా మారిపోతుంది. ముఖ్యంగా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆ మాస్ హీరో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే, ఆ కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండే ఉంటుంది. వరుస పెట్టి భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెడుతున్న ఆ స్టార్ నటుడు, తాజాగా ఒక చిన్న సినిమాను భుజాన వేసుకున్నారు. తన బిజీ షెడ్యూల్ నుంచి సమయం కేటాయించి ఆ చిత్రానికి సంబంధించిన ఒక కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు. కేవలం స్టార్ సినిమాలే కాదు, కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను కూడా ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారు. ఇంతకీ ఆ స్టార్? హీరో ఎవరు? ఆయన సపోర్ట్ చేస్తున్న ఆ క్రేజీ మూవీ ఏంటి?సినిమా రంగంలో ఎంతటి వారికైనా సరే ఒక మంచి కథ కనిపిస్తే దానిని అప్రిషియేట్ చేయకుండా ఉండలేరు. సదరు స్టార్ హీరో కూడా సరిగ్గా ఇదే చేశారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో ఎమోషనల్‌గా 'ఛాంపియన్' చిత్రానికి తన వంతుగా ఏదైనా చేయాలని నిర?యించుకున్నారు. ఈ సినిమా వెనుక ఆ స్టార్ హీరోకు అత్యంత సన్నిహితులు ఉన్నారని సమాచారం. అందుకే తన మిత్రుల కోరిక మేరకు ఆయన ఈ సినిమా ప్రమోషన్లలో పాలుపంచుకున్నారు. కష్టపడి పని చేసే కొత్త తరాన్ని ప్రోత్సహించడం ఆ హీరోకు మొదటి నుంచి ఉన్న అలవాటు.తన సహకారంతో ఒక చిన్న సినిమాకు పెద్ద గుర్తింపు తీసుకొచ్చిన ఆ స్టార్ హీరో మరెవరో కాదు.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్! టాలీవుడ్? సీనియర్? హీరో శ్రీకాంత్? తనయుడు రోషన్? మేక హీరోగా వచ్చిన ఛాంపియన్? సినిమాకు ఎన్టీఆర్? తన మద్దతు ప్రకటించారు. "నా స్టూడెంట్ నంబర్ 1 నుంచి ఇప్పుడు వస్తున్న ఛాంపియన్ సినిమా వరకు.. స్వప్న సినిమా కొత్త గొంతుకలను ప్రోత్సహిస్తూనే ఉంది. వాళ్ళు చేసే ప్రతి సినిమా వెనుక సినిమాపై వారికున్న అమితమైన ప్రేమ కనిపిస్తూనే ఉంటుంది. స్వప్న దత్ నాకు ఎప్పుడూ అండగా ఉంటుంది.నేను కూడా స్వప్న టీమ్‌కు ఎప్పుడూ సపోర్ట్‌గా ఉంటూనే ఉంటాను. రోషన్, అనస్వర రాజన్, ప్రదీప్ అద్వైతంకు ఆల్ ది బెస్ట్. 2025 ముగింపులో ఒక మెమరబుల్ హిట్ గా ఈ సినిమా నిలువాలని ఆశిస్తున్నట్లు" ఎన్టీఆర్? సోషల్? మీడియా వేదికగా పోస్ట్ చేశారు. దీంతో ఆయన చేసిన ఈ పోస్ట్ కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఛాంపియన్? సినిమా డిసెంబర్? 25న క్రిస్మస్? సందర్భంగా రిలీజ్? అయ్యి పాజిటివ్? రెస్పాన్స్? దక్కించుకుంటోంది.ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం ఆయన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది

## కోలీవుడ్‌లోకి కుర్ర భామ వరుస ఆఫర్స్‌తో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి



ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది . ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది . ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది ఈ అందాల భామ. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ రాణిస్తుంది ఈ క్రేజీ హీరోయిన్. ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది ఈ అందాల భామ. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ రాణిస్తుంది ఈ క్రేజీ హీరోయిన్. ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఏ సినిమాచూసినా.. ఆ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా నటిస్తుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ చిన్నది ఇప్పుడు తమిళ్ లోనూ అవకాశాలు అనుకుంటుంది. త్వరలోనే తన తమిళ్ డెబ్యూ సినిమాలో నటించనుంది. ఏ సినిమాచూసినా.. ఆ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా నటిస్తుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ చిన్నది ఇప్పుడు తమిళ్ లోనూ అవకాశాలు అనుకుంటుంది. త్వరలోనే తన తమిళ్ డెబ్యూ సినిమాలో నటించనుంది. గత సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న మీనాక్షి చౌదరి.. ఇప్పుడు మరోసారి సంక్రాంతికి రాబోతుంది. ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న అనగనగ ఓ రాజు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది మీనాక్షి చౌదరి. గత సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న మీనాక్షి చౌదరి.. ఇప్పుడు మరోసారి సంక్రాంతికి రాబోతుంది. ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న అనగనగ ఓ రాజు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది మీనాక్షి చౌదరి. ఇక ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ఓ పాన్ ఇండియా సినిమాలోనూ నటిస్తుందని తెలుస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి చౌదరి.. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు వైరల్ గా మారాయి. ఇక ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ఓ పాన్ ఇండియా సినిమాలోనూ నటిస్తుందని తెలుస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి చౌదరి.. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు వైరల్ గా మారాయి.

# రివ్యూలు చూసి గుడ్డిగా వెళ్లకుండా ఉండటానికి పిచ్చోళ్లు కాదు



ఇటీవలే థియేటర్స్ లోకి ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది ఈషా. హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు మంచి టాక్ వస్తుంది. కాగా ఈ సినిమా పై నెగిటివ్ రివ్యూస్ రావడం పై నిర్మాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పెయిడ్ మాఫియా ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు నిర్మాత వంశీ నందిపాటి. బుక్ మై షో పేరుతో మాఫియా జరుగుతుందని ఆయన అన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. కావాలనే రేటింగ్‌లు తగ్గిస్తున్నారు.. నెగిటివ్ మాఫియా ఎక్కువైపోయింది. మా మీద నెగిటివ్ చేస్తుంటే కూడా చూస్తూ కూర్చోము అనేది మీకు తెలియాలి.. జనాలు పిచ్చోళ్లు కాదు.. రివ్యూలు చూసి గుడ్డిగా నమ్మేసి పోకుండా ఉండటానికి.. యుఎస్‌లో ఉండే ఓ మనిషి సినిమా చూడకుండానే రివ్యూలు ఇస్తున్నాడు.. ఎక్కడ చూసారు మీరు అని అడిగితే ఇండియాలో చూసాను అన్నాడు.. అదెక్కడ అంటే కాదు ఇండస్ట్రీలో ఉన్నవాళ్లు చూసి చెప్పారంటున్నాడు అని నిర్మాత వంశీ నందిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే దర్శకుడు శ్రీనివాస్ మన్నె మాట్లాడుతూ.. మనం ఉన్నది అడవిలో కాదు.. సమాజంలో ఉన్నాం. ఒకరు బతికితే మనం కూడా బతకాలి. అడవిలో అయితే చంపి బతుకుతాయి. కానీ ఇక్కడ మాత్రం అసహ్యకరమైన బూతులతో రివ్యూలు రాస్తున్నారు. మంచి రివ్యూలను మేం రెస్పెక్ట్ చేస్తున్నాం కానీ కావాలనే నెగిటివ్ క్యాంపైన్ చేస్తున్నారు. రాత్రికి బాగున్న సినిమా పొద్దున్నకే ఎలా బాగోకుండా పోతుంది. రెండు మూడు సినిమాలు వచ్చినా కూడా మంచిగా ఆడిన సందరాలేున్నాయి. ఒకర్ని ఒకరు ఎందుకు చంపుకోవాలని చూస్తున్నారు.. మరో సినిమాను చంపితే కానీ మిగిలిన సినిమాలు ఆడవా..?నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. చాలా కాంపిటీషన్‌లో సినిమాను రిలీజ్ చేసాను.. ఇదివరకు సోషల్ మీడియా లేనపుడు డిస్కషన్స్ ఉండేవి.. కానీ ఇప్పుడు ఆ ఛాన్స్ లేదు.. మేం ఎక్కడ బాధ పడుతున్నామంటే ప్రీమియర్స్ వేసాం.. 200 టికెట్లు బుక్ చేస్తారు.. అవి అవ్వగానే 1 రేటింగ్ వేస్తూ వెళ్తారు. 300 టికెట్లు కొడితే రేటింగ్ అలా తగ్గిపోతుంది. బుక్ మై షోలో 30 నుంచి 50 వేలు ఖర్చు పెడితే చాలు నెగిటివ్ క్యాంపైన్ అయిపోతుంది. కొన్నిసార్లు రైట్ సైడ్, రాంగ్ సైడ్ రివ్యూలు ఉంటాయి. కానీ బుక్ మై షోలో అలా కాదు.. కావాలని కొడుతూ ఉంటారు. ఈవెనింగ్ వరకు వెయిట్ చేస్తే సినిమాకు ఆటోమేటిక్‌గా రేటింగ్ పెరుగుతుంది.. దయచేసి వ్యాల్యూ లేని రేటింగ్‌కు విలువ ఇవ్వొద్దు. 300 టికెట్లు ఫేక్ చేస్తే.. మేం ఒరిజినల్‌గా 300 మంది చూసి రివ్యూ పెట్టేవరకు వెయిట్ చేయాలి. సినిమా బాగోకపోతే బుక్ మై షోలో టికెట్ ట్రెండ్స్ కనిపించదు. ఈ రోజు, రేపు కూడా మంచి బుకింగ్స్ ఉన్నాయి.. డీసెంట్‌గా వెళ్లే సినిమాను ఇటు తోస్తే ఇటెళ్తుంది.. అటు తోస్తే అటు వెళ్తుంది.. పెద్ద సినిమాను డిస్టర్బ్ చేయలేరు.. కానీ చిన్న సినిమాలకు అలా కాదు.. నెగిటివ్ చేసి సినిమాను చంపేయాలని చూస్తున్నారు. వేరే సినిమాలకు మేం వెళ్లం.. కానీ మా మీద జరుగుతున్నాయి నెగిటివ్ కాంపైనింగ్. ఈ రోజు సోషల్ మీడియా చాలా ఆర్గనైజ్డ్‌గా వెళ్తుంది.. దాని మీద రాయండి. బూతులు తిడుతూ రివ్యూలు రాస్తారా ఎవరైనా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com